## అధికారుల లాంచనాలతో మాగంటి అంత్యక్రియలు!



3

నేటి ప్రభాత

# సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

సోమవారం 09 జూన్ 2025 ఎడిటర్ పాలగోని రాజేష్ పేజీలు 4 వెల 4

# తెలంగాణలో ముగ్గురు కొత్త మంత్రులుగా ప్రమాణం

-మంత్రి పదవి దక్కించుకున్న వివేక్, శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్

-సామాజిక సమీకరణాల ఆధారంగా మంత్రి పదవులు

-మరో మూడు మంత్రి పదవులు ఖాళీ

-ఎమ్మెల్యేగా గెలిచిన తొలి ఏడాదే మంత్రిగా ప్రమోషన్

2











# మంత్రి పదవి దక్కలేదని అలిగిన నేతలు

## బుజ్జగింపులకు దిగిన కాంగ్రెస్ నేతలు

-పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్న సుదర్శన్ రెడ్డి

-మంత్రి పదవి దక్కించుకున్న ముగ్గురు నేతలు

2



## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు ఖరారు

-కీలక శాఖలు దక్కించుకోనున్న కొత్త మంత్రులు

-వివేక్ వెంకటస్వామికి ఉన్న అనుభవాల దృష్ట్యా శాఖ కేటాయింపు

-అడ్లూరి లక్ష్మణ్ కు సామాజిక వర్గం పరంగా శాఖ ఇచ్చే అవకాశం

-శ్రీహరికి కీలకమైన శాఖ దక్కే ఛాన్స్

-ఇప్పటికే బాధ్యతల స్వీకరణకు ముహూర్తం ఫిక్స్

3





# తెలంగాణలో ముగ్గురు కొత్త మంత్రులుగా ప్రమాణం

ప్రభాత సూర్య -తెలంగాణ బ్యూరో :
తెలంగాణ కొత్త మంత్రులు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. వీరితో పాటు శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రునాయక్‌ను ఎంపిక చేసింది. మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన వివేక్, అడ్లూ లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు సీఎం రేవంత్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు.మంత్రివర్గంలో తాజాగా ముగ్గురు చేరడంతో...మంత్రుల సంఖ్యలో 15కు చేరింది. మరో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి.

ఎమ్మెల్యేగా గెలిచిన తొలి ఏడాదే మంత్రి అయ్యారు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. శ్రీహరి ఫస్ట్? క్లాస్? నుంచి టెన్త్? వరకు మక్తల్? గవర్నమెంట్? స్కూల్?లో, ఇంటర్?, డిగ్రీ పాలమూరులో పూర్తి చేశారు. మొదట 1990 నుంచి 93 వరకు మక్తల్? మండల ఎన్ఎస్ యూఐ ప్రెసిడెంట్?గా పనిచేశారు. 1993 నుంచి 96 వరకు మక్తల్? మండల యూత్? కాంగ్రెస్? ప్రెసిడెంట్?గా విధులు నిర్వర్తించారు. 1996 నుంచి 2001 వరకు మక్తల్? మండల సెక్రటరీగా, 2001 నుంచి 06 వరకు మహబూబ్?నగర్? జిల్లా కాంగ్రెస్? పార్టీ వైస్? ప్రెసిడెంట్?గా పనిచేశారు. 2001లో మక్తల్? మేజర్? గ్రామ పంచాయతీ నుంచి భారీ మెజార్టీతో మొదటిసారి సర్పంచ్?గా ఎన్నికయ్యారు. 2006లో దాసర్?పల్లి ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందారు.2010 నుంచి 2014 వరకున జడ్పీటీసీగా పనిచేశారు. 2018 వరకు జడ్పీ ఫ్లోర్? లీడర్?గా పని చేశారు. 2022 నుంచి 2024 ఫిబ్రవరి వరకు నారాయణపేట డీసీసీ ప్రెసిడెంట్?గా బాధ్యతలు నిర్వర్తించారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్? సెగ్మెంట్? నుంచి శ్రీహరి పోటీ చేశారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోనే ఆయనను మంత్రి పదవి వరించింది.

డాక్టర్ చదివి రాజకీయాల్లోకి వచ్చిన చెన్నూర్? ఎమ్మెల్యే గడ్డం వివేక్? వెంకట్?స్వామిని ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారి మంత్రి పదవి వరించింది. ప్రముఖ కాంగ్రెస్?నేత, మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి చిన్న కొడుకు వివేక్ వెంకటస్వామి..ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్? చదివారు.తండ్రి గడ్డం వెంకటస్వామి బాటలో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన..2009లో పెద్దపల్లి లోక్?సభ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీగా గెలుపొందారు. 2017లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్?గా వివేక్? ఎన్నికయ్యారు. 2019లో బీజేపీలో చేరిన వివేక్?వెంకటస్వామిని పార్టీ అధిష్ఠానం జాతీయ కార్యవర్గంలోకి తీసుకుంది. 2023 నవంబర్ 21 న బీజేపీని వీడి కాంగ్రెస్?లో చేరిన వివేక్?వెంకటస్వామి.. చెన్నూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు.

ధర్మపురి శాసనసభ నియోజకవర్గం నుంచి లక్ష్మణ్ కుమార్ తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009-2011 మధ్య కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆయన పని చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 22,039 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ప్రభుత్వ విప్‌గా నియమితులయ్యారు. తాజాగా.. మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు.

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ డిప్యూటీ స్పీకర్ గా పదోన్నతి పొందారు. 2006లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చిన ఆయన..2014లో డోర్నకల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యా నాయక్ పై భారీ మెజారిటీతో గెలుపొందారు

# వధువు వరులను ఆశీర్వదించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వెస్లీ, డీజీ

యాచారం సూర్య న్యూస్ ( జూన్ 08):.
మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు పిరాటి యాదమ్మ వెంకటయ్య, దంపతులకు చెందిన ప్రథమ పుత్రుడు క్రాంతి కుమార్ వివాహం యాచారం మండల కేంద్రంలో డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఆదివారం (లాహిరి క్రాంతి కుమార్) ఈ వివాహానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, డిజి నరసింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య, బి మధుసూదన్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాలకుర్ల లక్ష్మీపతి గౌడ్, ఓరుగంటి యాదయ్య గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుకల్లో వరుడు బాబాయి యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పిరాటి అంజయ్య, వివాహానికి అతిథులుగా హాజరైన నాయకులకు, బంధుమిత్రులకు, ప్రేమగా పలకరించి, ఈ వేడుకలకు స్వాగతం పలికారు. వధువు వరుడు పిల్లాపాపలతో, ఆయురారోగ్యాలతో, జీవిత దాపత్యంతో , జీవితం సాగాలని ఈ పెళ్లికి వచ్చిన వారందరూ ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుకలో వేలాది మంది హాజరయ్యారు.



# ఆరుట్లలో శ్రీ మల్లిఖార్జున స్వామి రియల్ ఎస్టేట్.కార్యాలయం ప్రారంభం

మంచాల, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్9
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో రైస్ మిల్ చౌరస్తాలో సుంకరి పాండరినాథ్ గౌడ్ మారగోని రాజయ్య గౌడ్ ఏర్పాటు చేసుకున్న శ్రీ మల్లి ఖర్జున స్వామి రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం పీఠాధిపతి శంకరానందస్వామిజీ. అనంతరం వ్యాపారం అభివృద్ధిచెందాలని ఆశీర్వదించారు.ప్రారంభోత్సవంలో పాల్గొన్నమంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగే వెంకటేష్ యాదవ్,కావాలి బుగ్గ రాములు,కావాలి శ్రీనివాస్ ముదిరాజ్,మాధగోని జంగయ్య గౌడ్,వెదిరే రమణ రెడ్డి,రావులబాషా,కంబాల పల్లి బుగ్గ రాములు,మార లక్ష్మన్,ఎన్నుదుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పదవి దక్కలేదని అలిగిన నేతలు

ప్రభాత సూర్య- తెలంగాణ బ్యూరో :
తెలంగాణలో ఊరించిన మంత్రివర్గ విస్తరణ జరిగిపోయింది. మొత్తం ఆరు పదవులు ఖాళీ ఉండగా...మూడు మాత్రమే భర్తీ అయ్యాయి. మిగిలిన మూడు త్వరలో భర్తీ చేస్తామని కాంగ్రెస్ చెప్తోంది. ఐతే ముగ్గురు మంత్రి పదవి దక్కించుకున్నారు సరే...మరి పదవులు దక్కని వారి పరిస్థితి ఏంటి? వారిని కాంగ్రెస్ శాంతింపజేసే ప్రయత్నం చేస్తోంది. చాలా మంది నేతలు గంపెడు ఆశలతో మంత్రి పదవి కోసం వేచి చూశారు. వారిలో అందరికీ న్యాయం జరగపోయినా...ముగ్గురికి అనుకున్నట్టుగానే మంత్రి పదవి దక్కింది. మరో నేతకు అనూహ్యంగా కీలక పదవి ఇచ్చింది.

ఎమ్మెల్యేలు వివేక్ వెంకట స్వామి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఐతే మంత్రి పదవి దక్కని మల్ రెడ్డి రంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు పార్టీపై అసహనంగా ఉన్నారు. తమకు మంత్రి పదవి కావాలని బహిరంగంగా కోరినప్పటికీ అధిష్టానం వారికి మొండి చేయి చూపింది.

మంత్రి పదవి రాకపోవడంతో అలకబూనిన నేతలు...ఏ నిర్ణయం తీసుకుంటారోనని ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో పార్టీ నేతలు వారిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. మంత్రి వర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చిన ప్రతీసారి కాంగ్రెస్ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పేరు చర్చకు వచ్చింది. ఆయనకు మంత్రి పదవి ఖాయం అని అనుకున్నారు. కానీ చివరికి పదవి చేజారిపోయింది. దీంతో అలిగిన ఆయనను ఏఐసీసీ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ కలిసి చర్చలు జరిపారు. వారిని బుజ్జగించారు. దీంతో అలక వీడిన సుదర్శన్ రెడ్డి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్నారు.

ఇక మల్ రెడ్డి రంగారెడ్డితోనూ నేతలు చర్చలు జరిపారు. మంత్రి వర్గ విస్తరణ తర్వాత మీడియా సమావేశం నిర్వహించాలనుకోగా...నేతల చర్చలతో ఆపేశారు. అలాగే రాజగోపాల్ రెడ్డితో కూడా మీనాక్షి నటరాజన్ భేటీ, మంత్రి వివేక్ అయ్యారు. అలాగే ప్రేమ్ సాగర్ రావుతోనూ చర్చలు జరిపారు. దీంతో వారిని బుజ్జగించి...రానున్న రోజుల్లో అవకాశం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఐతే ఇప్పటికీ వీరంతా అలక వీడినప్పటికీ...రానున్న రోజుల్లో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారోనని చర్చ జరుగుతోంది

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు ఖరారు

ప్రభాత సూర్య –తెలంగాణ బ్యూరో : తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరిగిపోయింది. ముగ్గురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తదుపరి ఏ శాఖ వీరికి కేటాయిస్తారనే చర్చ మొదలైంది. వీరికి శాఖల కేటాయింపుపై అతి త్వరలోనే నిర్ణయం వెలువడనుంది. ఐతే రేపటి కార్యాచరణ కూడా సిద్ధమైనట్టు తెలుస్తోంది. మంత్రులుగా వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. సామాజిక వర్గాల నేపథ్యంలో వారికి మంత్రి పదవులు దక్కాయి. ఐతే వీరికి శాఖ కేటాయింపుపై అంశంపై కసరత్తు మొదలైంది.

సీఎం రేవంత్ రెడ్డి దగ్గర ఇప్పటికే అనేక శాఖలు ఉన్నాయి. వాటిలో కొన్నిటిని ఈ ముగ్గరికి కేటాయించే అవకాశం ఉందంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గర ప్రస్తుతం మున్సిపల్, విద్యా శాఖ, హోం మంత్రిత్వ శాఖ, కార్మిక, క్రీడా శాఖతో పాటు సంక్షేమ శాఖలు ఉన్నాయి. వీటిన్నిటిపై సీఎం ఒక్కరే ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఐతే కొత్త మంత్రులకు ఏ శాఖ ఇస్తారో కొన్ని గంటల్లో తేలిపోనుంది.

సీఎం రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న శాఖల్లో విద్యా శాఖ తన వద్దే ఉంటుందని అనేక సార్లు స్వయంగా సీఎం చెప్పారు. దీంతో విద్యా శాఖ కాకుండా ఇతర శాఖలే వీరికి కేటాయిస్తారని తెలుస్తోంది.

ఐతే వివేక్ వెంకటస్వామి కుటుంబం రాజకీయాల్లో ఎన్నో దశాబ్దాలుగా ఉంది. ఆయన తండ్రి వెంకటస్వామి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు. తాజాగా వివేక్ కూడా తొలిసారి మంత్రి అవడంతో...ఆయనకు పట్టున్న శాఖలను కేటాయించే అవకాశం ఉందంటున్నారు. వివేక్ వెంకటస్వామికి కార్మిక శాఖ లేదా, యువజన క్రీడా శాఖ ఇచ్చే అవకాశం ఉంది. అలా కాకుండా ఆయనుకున్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఇవ్వాలనుకుంటే మైనింగ్ శాఖ కేటాయిస్తారని చర్చ జరుగుతోంది.

ఇక అడ్లూరి లక్ష్మణ్ కు ఎస్సీ సంక్షేమ శాఖ దక్కే అవకాశం ఉందంటున్నారు. ఆయన సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ శాఖ దక్కనుందని చెప్తున్నారు. మరో మంత్రి శ్రీహరికి పశు సంవర్ధన శాఖ ఇస్తారని టాక్. లేదంటే న్యాయ శాఖ ఇచ్చే అవకాశం లేకపోలేదని అంటున్నారు.

మొత్తంగా కొత్త మంత్రులకు కీలక శాఖలు దక్కనున్నాయి. ఇదిలా ఉంటే ముగ్గురు కొత్త మంత్రులు రేపే బాధ్యతలు చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే సచివాలయంలో ఈ ముగ్గరి ఛాంబర్స్ సిద్ధమవుతున్నాయి. రేపు ఈ ఛాంబర్లలో మంత్రిగా బాధ్యతలు తీసుకోనున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికి ఇవ్వాలి



సంగారెడ్డి)
సంగారెడ్డి జిల్లాలో ఉన్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సంగారెడ్డి కేకే భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించడంతో అసలైన పేదలకు,లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందటం లేదని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి కోరారు. ప్రభుత్వం ఇస్తున్న 3 నెలల రేషన్ బియ్యం నెల చివరి వరకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ షాప్ లలో జనం ఒక్క సారి గుమికూడడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవసరమైన కౌంటర్లు పెంచాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రారంభం

**-ఆంగ్లంలోనే విద్యా బోధన**

**-అర్హ త కలిగిన విద్యార్థులందరూ -దరఖాస్తు చేసుకోవాలి**

**-జి అరుణశ్రీ**

యాచారం సూర్య ( న్యూస్ 08):. యాచారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం లో 2025 సం, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంటర్ మొదటి సంవత్సరములో %మీూ%( మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) కోర్సు, 40 సీట్లు కేటాయించింది. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆంగ్లంలోనే విద్యను బోధిస్తారు. ఫోన్ నెంబర్ 8331833426 సంప్రదించగలరు.

## అధికారుల లాంచనాలతో మాగంటి అంత్యక్రియలు!

హైదరాబాద్)
బీఆర్ఎస్ పార్టీ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) అంత్యక్రియలు ముగిశాయి. ఆదివారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని మహాప్ర స్థానంలో ప్రభుత్వ అధి కారిక లాంఛనాల మధ్య మాగంటి అంత్యక్రియలు నిర్వహించారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన, ఆదివారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూశారు. ఆయన మృతి తో జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మాగంటి గోపీనాథ్ అంతి మ సంస్కారాలు కన్నీటి వీడ్కోలు నడుమ జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు తుది నివాళులర్పించారు.అంతకుముందు జరిగిన అంతిమయాత్రలో కేటీఆర్, హరీశ్ రావు తదితరులు పాడె మోశారు. పోలీసులు మాగంటి భౌతికకాయానికి గౌరవ వందనం సమర్పిం చారు. గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి అధికారిక లాంఛనాలను పూర్తి చేశారు..

## గురుకులాలు పేద విద్యార్థుల చదువులతో ఉన్నత శిఖరాలకు బాటలు వెయ్యాలి: సిద్ధయ్య

. సంగారెడ్డి)
తెలంగాణ రాష్ట్రం జోన్ 6త్ గురుకుల విద్యాసంస్థల్లో అడ్మిషన్ చేసుకునే సమయాల్లో కానీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ విషయంలో గాని నానా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. కోయిడ గురుకుల పాఠశాల సిద్దిపేట్ లో కె. రాంబాబు తండ్రి సుధాకర్ అడ్మిషన్ కొరకు వెళ్లగా, ఆధార్ కార్డులో నాలుగు రోజులు డేట్ అఫ్ బర్త్ తక్కువగా ఉంది.అది చూసిన ఆ పాఠశాల సీనియర్ అసిస్టెంట్ వారి సర్టిఫికెట్లను తీసి వారి ముఖాన పడేశారు అని కె.వి.పి.ఎస్.సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సిద్దయ్య ఆరోపించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గురుకులాలను దెబ్బతీసే కుట్ర మానుకోవాలి

పెన్ గన్ న్యూస్ ప్రతినిధితో సిద్దయ్య మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు బాత్రూంలు ,టాయిలెట్లు కడగాలని దళిత విద్యార్థులను కించపరిచిన గురుకుల సొసైటీ కార్యదర్శి వర్షిణి ని వెంటనే తొలగించాలి అని డిమాండ్ చేశారు.

# విశాఖ ఉక్కులు2500 కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు విరమించుకోవాలి

: ఎమ్మిగనూరు

విశాఖ ఉక్కు లో 2500 మంది కాంటాక్ట్ కార్మికులను తొలగించిన వారిని పనిలోకి తీసుకోవాలని 9వ తేదీ విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు కార్యదర్శి పి గోవిందు బి రాముడు ఐ ఎఫ్ టి యు తాలూకా నాయకులు ఎస్ బాలరాజు రైతు కూలి సంఘం జిల్లా తాలూకా నాయకులు ఎం సత్తన్న జయన్న లు పిలుపునిచ్చారు. శనివారం కార్మిక సంఘాల పిలుపు సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం ఐ ఎఫ్ టి యు తాలూకా నాయకులు బి ఏ షేప్ గారి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ నందు గుండెకాయ లాంటి పరిశ్రమమైన ఉక్కు పరిశ్రమ ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు దేశంలోనే అతి పెద్ద పరిశ్రమగా చరిత్రలో ఉండాలని ఈ పరిశ్రమను కాపాడుకోవడానికి ఎంతో మంది ప్రాణాలు తెగించి ఆంధ్రులకు ఆస్తిగా ఇచ్చారని తెలిపారు నేడు బిజెపి ప్రభుత్వం విశాఖపట్నం పరిరక్షణ కోసం ఎలాంటి ప్యాకేజీ ఇవ్వకపోవడం బడ్జెట్ కేటాయించకపోవడం సొంత గనులు ఏర్పాటు చేయకపోవడం తదితర అంశాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు పరిశ్రమల కేంద్ర మంత్రి విశాఖ ఉక్కును ఎటువంటి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేయమని పలుమార్లు ప్రకటనలో తెలిపారు ఆచరణలో మాత్రం కార్మికులను తగ్గించడానికి యజమాన్యం అనేక కుట్రలు చేస్తుందని గత నెల లో కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా 2500 మంది కార్మికులను తొలగించడం చాలా అన్యాయం అన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు డిప్యూటీ సీఎం గారు విశాఖ ఉక్కును ఒక్క ఇంచ్ కూడా చేయబోమని ఆస్తులను కాపాడుతామని కార్మికులను కాపాడుతామని గౌరవ డిప్యూటీ సీఎం గారు హామీ ఇవ్వడం జరిగింది ప్రస్తుత సీఎం గారు చంద్రబాబు గారు విశాఖ ఉక్కును ప్రైవేటుకరించబోమని బడ్జెట్ను కేటాయిస్తామని కార్మికులను ఆదుకుంటామని బహిరంగ సభలో హామీ ఇచ్చారని కానీ ప్రభుత్వం తక్షణమే విశాఖ ఉక్కు పై అఖిలపక్ష పార్టీల కమిటీ సమావేశం వేయాలని కార్మిక సంఘాల రాష్ట్ర ప్రతినిధులను పిలిపించి తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక నాయకులు డిమాండ్ చేశారు అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే మంజూరు చేయించాలని విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ప్రయత్నాలను రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా జరిగే విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిఐటియు ఐఎఫ్టియు రైతు కూలి సంఘం నాయకులు పి రాజు యు రమేష్ జయన్న తదితరులు పాల్గొన్నారు

# నవనందుల కోట మహానందిలో యోగాంధ్ర కార్యక్రమాలు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకుంటూ యోగాను మన దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం మహానంది పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2000 మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఊరు వాడా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. యోగాను మన దైనందన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవడానికి "యోగా ఫర్ వన్ ఎర్త్ – వన్ హెల్త్" అనే నినాదంతో యోగా మాసోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అందులో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైల దివ్యక్షేత్రంలో, మహానంది, అహోబిలం, బెలుం గుహలు, పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకునేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మాస్టర్ ట్రైనర్స్ లచే జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున 8 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శారీరికంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి మన జీవన విధానంలో యోగాను నిత్య కృత్యం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎంతో అనుభవజ్ఞులైన యోగ గురువులు ఉన్నారని అందులో మొదటి (కర్టెన్ రైజర్స్) రోజున నేచర్ క్యూర్, శ్రీశైలంలో పతాంజలి టీమ్, మహానంది క్షేత్రంలో రామచంద్ర మిషన్ కు చెందిన యోగ గురువుల ద్వారా సాధన చేయడం జరిగిందని కొత్తగా యోగ చేసే వారికి కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి కృషిచేసిన జాయింట్ కలెక్టర్, మహానంది దేవస్థానం సిబ్బంది, జిల్లా అధికారులకు యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమములో మహానంది దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, సేవకులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, సత్యసాయి ధ్యాన మండలి సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు, యాత్రికులు తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే గారు పట్టణప్రజలదాహార్తిని తీర్చండి

## -న్యాయవా తిమ్మప్ప

ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణం లో నాలుగు రోజుల నుండి మున్సిపల్ వారు త్రాగు నీటిని వదలకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే తక్షణమే మంచి నీటి సమస్యను పరిష్కరించాలని న్యాయవాది,సామాజిక ఉద్యమ కార్యకర్త అడ్డాకుల తిమ్మప్ప శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లో అనేక వార్డుల్లో త్రాగునీరు కొళాయి ల ద్వారా వదలకపోవడంతో ప్రజలకు త్రాగునీరు లేక అనేక అవస్థలు పడుతున్నారు అని, మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడం మూలంగా మంచి నీటి సరఫరా పూర్తి గా ఆగిపోయిందని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం వలన టీచర్స్ కాలనీ,ఎస్సీ కాలనీ,కలుగొట్ల రోడ్,శాంతి నగర్, ఎన్టీఆర్ కాలనీ,ముగతి పేట, సోగనూర్ రోడ్ ఇలా దాదాపు పట్టణం అంతా త్రాగు నీటి సరఫరా సమస్యను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే గారు వెంటనే ఈ సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు.లేని పక్షంలో ప్రజలు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడి చేస్తారని హెచ్చరించారు.?

# డోన్ కేంద్రీయ విద్యాలయలో అడ్మిషన్లు ఈ విద్యా సంవత్సరం ప్రారంభించాలి

డోన్

కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డినీ, మరియు బిసి జనార్దన్ రెడ్డినీ విద్యార్థి సంఘాల కలిసి జె ఏ సి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ బిఎస్ఎఫ్ మహాజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్ రాష్ట్ర కార్యదర్శి ఆవులదొడ్డి శివన్న మాట్లాడుతూ డోన్ లోని కేంద్రీయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ కోసం కేంద్రీయ విద్యాలయం డోన్ కు శాంక్షన్ అయ్యి మూడు సంవత్సరాలు కావస్తున్న అడ్మిషన్లు కోసం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం చాలా బాధాకరం అని వారు అన్నారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం డోన్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల యందు తరగతులను ప్రారంభిస్తామని చెప్పి ప్రతి సంవత్సరం రెండు వందల మంది విద్యార్థుల ఆశలు అడియాసలవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డోన్ లో ఈ విద్యా సంవత్సరానికి 2025-26 నోటిఫికేషన్ కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ గారు డోన్‌లోని ప్రభుత్వ ఐ.టి.ఐ లో తాత్కాలిక తరగతులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారుఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, అధికారుల సమన్వయ లోపంతో రెండు విద్యా సంవత్సరాలు వృధాగా గడిచిపోయాయి. 2025-26 మూడవ విద్యా సంవత్సరం అయినా ప్రారంభిస్తారని డోన్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ విద్యా సంవత్సరం మొదలు కావడానికి చాలా తక్కువ సమయం కేవలం కొన్ని రోజులు మాత్రమే ఉందని,డోన్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు,దయచేసి ఈ విద్యా సంవత్సరం నష్ట పోకుండా చూడాలని. లేకపోతే ఎంతో మంది పిల్లలు కోలుకోలేని నష్టాన్ని పొందుతారు.ముఖ్యంగా కేంద్రీయ విద్యాలయములో ప్రవేశాలు జరిగితే 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రతి తరగతికి 40 మంది విద్యార్థుల ను తీసుకుంటే దాదాపుగా 200మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఒక వేల ప్రవేశాలు జరగకుంటే 200 మంది విద్యార్థులు నష్టపోతారు కావున అధికారుల సమన్వయ తో ముందుగా తాత్కాలిక భవనములో నడపాలని, వెంటనే డోన్ ఎమ్మెల్యే గారు మంత్రి గారు తమరు స్పందించి సమస్యను పరిష్కరించండానికి సంబంధిత అధికారుల కు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమం లో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ బిఎస్ఎఫ్ మహాజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్,రాష్ట్ర కార్యదర్శి ఆవులదొడ్డి శివన్న

విద్యార్థి సంఘాల నాయకులు వై చిరంజీవి జయరాం రవికుమార్ సురేష్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు